నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 18, మార్చి 2024 పేజీలు: 04


## నేటితో ముగియనున్న రాయలగండి శ్రీశ్రీశ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఉత్సవాలు



# కంటోన్మెంట్ బరిలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

## అతిపెద్ద సామాజికవర్గమైన మాదిగలకు 4 దశాబ్దాలుగా తీరని అన్యాయం





- అన్ని ప్రధాన పార్టీలు మాదిగలకు అవకాశం ఇవ్వాలని మాదిగ సంఘాల నేతలు డిమాండ్
- ఈసారి మాదిగలకు అవకాశం ఇవ్వకపోతే మరో 4 దశబ్దాలు అయినా అవకాశం రాదు
- మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీకే మాదిగల మద్దతు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఉపఎన్నిక రసవతరంగ మారబోతుంది. గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన దివంగత ఎమ్మెల్యే లాస్య నదిత అకాల మరణం పట్ల, వారి కుటుంబానికి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ ఇస్తారని అందరూ అనుకుంటున్నారు. గత ఎన్నికలలో మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నె క్రిశాంక్, గజ్జల నాగేష్‌లు ఆశావాహులుగా ఉన్నారు. కానీ అధిష్టానం వారిని బుజ్జగించింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో గత 4 దశాబ్దాలుగా మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని, కెసీఆర్ పునరాలోచన చేసి, ఈసారి కంటోన్మెంట్ నియోజకవర్గంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకే బీఫామ్ ఇవ్వడానికి రూట్ క్లియర్ అయినట్టు స్థానిక నేతలు చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా ఎంతో అనుభవం ఉన్న డా: ఎర్రోళ్ల శ్రీనివాస్ లేదా, మాజీ ఐపీఎస్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కంటోన్మెంట్ మిగతా 2లో..

## అసలు హరికృష్ణ సూసైడ్ చేసుకొని

# లేఖ ఎందుకు రాశాడు?

- ఆత్మహత్య చేసుకోవడానికి ఆ ముగ్గురే ప్రధాన కారణమా?
- కేసు నమోదు చేసిన తరువాత పోస్టుమార్టం చెయ్యాలని డిమాండ్..
- విచారణ అనంతరం కేసు నమోదు చేస్తాం..
- ససేమీరా ఉంటున్న బాధితులు..: ఎస్సై బాలరాజు







**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 17:**

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో గత ఆదివారం పురుగుల మందు సేవించి స్వీయ ఆత్మహత్య యత్నానికి హరికృష్ణ అనే యువకుడు ఈ నెల 10న పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో నాగర్కర్నూల్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించామని బంధువులు తెలిపారు. శుక్రవారం హరికృష్ణ పరిస్థితి మరింత విషమం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి జిల్లా ఆసుపత్రి వైద్యులు రిఫర్ చేయడం జరిగింది. హరికృష్ణ మిగతా 2లో..

# కంటోన్మెంట్ బరిలో
## ఎర్రోళ్ల శ్రీనివాస్-ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

(మొదటిపేజీ తరువాయి..)

నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు నియోజకవర్గం అంతాట గుసగుసలాడుతుంది. ఏది ఏమైనా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్ తో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నారు కాబట్టి, కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగలకు ఈసారి ఎమ్మెల్యే గా పోటీచేసే అవకాశం ఉంటుందని, మాదిగ సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో మాదిగలకు బీఫామ్ రాకపోతే, మరో 3. 4 దశబ్దాలు అయిన కూడా మాదిగలు ఎమ్మెల్యేలుగా పొట్టి చేసే అవకాశం రాదు అని, మూడు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు పునరాలోచన చేసి, ఈ ఉప ఎన్నికలలో మాదిగలకు అవకాశం ఇవ్వాలని, మాదిగ సంఘాల ముఖ్య నేతలు, వివిధ పార్టీల నాయకులను డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే మాదిగ అభ్యర్థికి బిఫామ్ ఇస్తుందో, మాదిగ సంఘాల నాయకుల వారికి మద్దతుగా ఉంటామని మాదిగ సంగాల ప్రముఖులు తెలిపారు. ఏది ఏమైనా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక రసవత్తరంగా ఉండబోతుందని విశ్లేషకులు తెలిపారు.

## రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్
# చైర్మన్‌గా రాయల

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

**నేటి ఫోకస్ న్యూస్-నేలకొండపల్లి:**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నియామకం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో రాయల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్గా నియామకమైన సందర్భంగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఫలితం దక్కుతుందని అందుకు రాయల నాగేశ్వరరావు విషయంలో మరోసారి నిరూపితమైందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కష్టాలు తొలగిపోనున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, యంపిటిసి రేగూరి వాసవి, దోసపాటి కల్పన, బీ.బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, దోసపాటి శేఖర్, సోమనబోయిన వెంకన్న, ఈవూరి శ్రీనివాసరెడ్డి, సీద్దెల గురునాథం, నాగిరెడ్డి, వెన్నెపూసల సీతారాములు, కడియాల నరేష్, మైసా శంకర్, యడవల్లి హుస్సేన్, వడ్డే జగన్, సూరేపల్లి రవి, మక్తాల రామక్రిష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, గండు జానయ్య, భూక్యా రవి, ధనకోండ రామక్రిష్ణ, మాగం సైదులు, కోమ్మినేని భాస్కర్, చిలకల భూషయ్య, గూడవల్లి రామబ్రహ్మం, చిలకల సీతారామమ్మ, ముక్కంటి, సుభాన్, కైలాసపు వెంకటేశ్వర్లు, షేక్.యాకుబ్, మధార్, గోళ్ళ శ్రీను, గండు సైదులు, ఉపేందర్, కనమర్లపూడి రాము, తీగ రమణయ్య, బ్రహ్మం, బెల్లం వాసు, ఏలూరి సురేష్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, లంజంపల్లి వీరబాబు, గట్టిగుండ్ల విజయ్, పెద్దపాక ముత్తయ్య, గుండు మహేష్, గోలుసు పవన్, చిట్యాల రమేష్, కుమ్మరి వీరబాబు, కైలాసపు గోపి, సట్టు ఉపక్రాంత్, ఖమ్మం భారత్, కోడిరెక్కల శ్రీకాంత్, రాచకొండ అయ్యప్ప, కోప్పు సాయి పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్కే ఫౌండేషన్ ఆశ్రమం
# మూడవ వార్షికోత్సవ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్-మధిర :**

మధిర సేవా సమితి తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మధిర సేవా సమితి అధ్యక్షులు ప్రసాద రావును ఆర్కే ఫౌండేషన్ సత్కరించడం జరిగింది. ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం మూడో వార్షికోత్స వేడుకలు ఫౌండేషన్ చైర్మన్ డోర్నాల రామకృష్ణ డోర్నాల జ్యోతి ఆధ్వర్యంలో రెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ సేవా రత్నా అవార్డులు పొందిన వారికి ఘన సన్మానం నిర్వహించారు. అంతేగాక ఆర్కే ఫౌండేషన్ కు సహకరిస్తున్న మధిరలోని వివిధ రంగాల్లోని వ్యక్తులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సే శీలం విద్యాలత, శీలం వెంకటరెడ్డి, మాధవరపు నాగేశ్వరరావు, పల్లపోతు ప్రసాదరావు, మువ్వా రామకృష్ణ, ఎర్రగుంట లక్ష్మి, అవ్వ విజయలక్ష్మి, కోమటిడి శ్రీనివాసరావు, వేల్పుల పవన్ కళ్యాణ్, కుంచం కృష్ణారావు, తాళ్లూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అసలు హరికృష్ణ సూసైడ్ చేసుకొని
# లేఖ ఎందుకు రాశాడు?

(మొదటిపేజీ తరువాయి..)

అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**మా కొడుకు మృతికి కారణం ఆ ముగ్గురే..**

బల్మూరు మండల కేంద్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన హరికృష్ణ మరొక అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఈ ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా ఇష్టపడ్డారని.. వారిది బీసీ మాజిక వర్గం అయినప్పటికీ ఇద్దరిదీ వేరువేరు కులం కావడంతో కాస్త ఆలస్యమైన ఇరువర్గాల తల్లిదండ్రుల ఒప్పించి వివాహం చేసుకోవాలనుకున్నామని సూసైడ్ లేఖలో హరికృష్ణ పేర్కొన్నాడు. మా కుటుంబ సభ్యులు అందరూ ఒప్పుకున్నారని, అమ్మాయి కుటుంబ సభ్యులు మాత్రమే నిరాకరించి అమ్మాయిని అనేక ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మమ్ములను విడదీసి ఇతర పెళ్లి చేసేందుకు నిశ్చయించారని.. పవన్ కుమార్, రామకృష్ణ, మరో వ్యక్తి నన్ను మానసికంగా చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. దానిని జీర్ణించుకోలేకనే.. కుటుంబ సభ్యులు నన్ను క్షమించాలి అంటూ ఆత్మహత్యకు పాల్పడ్డానని ఆ లేఖలో పేర్కొన్నాడు. ఆ ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేస్తేనే పోస్ట్ మార్టం చేసేందుకు అంగీకరిస్తామని మృతిని తండ్రి లక్ష్మయ్య, అక్క గౌతమి, బంధువులు డిమాండ్ చేశారు.

**ఎస్సై బాలరాజు వివరణ..**

హరికృష్ణ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటనపై నేటి ఫోకస్ న్యూస్ ద్వారా ఎస్సై బాలరాజును వివరణ కోరగా.. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.... మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, హైదరాబాదులోనే పోస్టుమార్టం నిర్వహిస్తామని చెప్పినప్పటికీ, మా బంధువులు చాలామంది ఉన్నారని స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలని కోరడంతో డెడ్ బాడీని అచ్చంపేట ఆస్పత్రికి తరలించామన్నారు. మృతుడు సూసైడ్ లేఖలో రామకృష్ణ అతని మేనల్లుడు పవన్ కుమార్, మరో వ్యక్తి ఇబ్బందులు పెట్టాడని రాసిన విషయం వాస్తవమేనని ఎస్సై అన్నారు. ఇప్పటికే కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు, కుటుంబ సభ్యుల డిమాండ్ ప్రకారం సూసైడ్ లేక పొందుపరిచిన విధంగా విచారణ జరిపించి తప్పకుండా బాధ్యులైన వారి పేర్లు కూడా కేసులో నమోదు చేస్తామని చెప్పినప్పటికి కుటుంబ సభ్యులు ఒసే మీరా వినకుండా మొండి చేస్తున్నారని ఎస్సై పేర్కొన్నారు.





## బైక్‌పై తిరుగుతూ..
# ఇళ్లకు వెళ్లి ఓదారుస్తూ..

- పలు కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి పరామర్శ
- అండగా ఉంటామని అభయం..

**నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం రూరల్:**

అనారోగ్యం, వివిధ కారణాలతో ఖమ్మం రూరల్ మండలంలో మృతి



చెందిన వారి ఇళ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సత్యనారాయణపురంలో మెట్ట సుదర్శన్ రెడ్డి, అనుముల రావనరసమ్మ ఇళ్లకు వెళ్లి వాళ్ళ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రెడ్డి పల్లి లో ఉప్పల కృష్ణ, అనుముల కౌసల్యల గృహాల్లో ఓదార్చారు. ఎంవీ. పాలెం లో, కాచిరాజు గూడెంలో పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై.. చికిత్స పొందుతున్న కనకటి నారాయణరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరూ అధైర్య పడవద్దని..మంత్రి పొంగులేటి శీనన్న అందరికీ అండగా ఉంటారని అభయమిచ్చారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తారని తెలిపారు.

**బైక్‌పై తిరుగుతూ.. ఇళ్లకు వెళ్లి ఓదారుస్తూ..**

ద్విచక్ర వాహనం పై తిరుగుతూ..ఎం.వీ. పాలెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పర్యటించారు. అందరినీ పలకరిస్తూ.. యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇటీవల మృతిచెందిన వారి ఇళ్లకు వెళ్లి..కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం కాచిరాజు గూడెం, కస్నా తండా, తనగంపాడు, గూడూరు పాడు.. గ్రామాల్లో పర్యటించారు.



# మల్కాజ్ గిరి పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగరవేస్తాం

### పార్లమెంట్ ముఖ్య నేతల సమావేశంలో అభ్యర్థి లక్ష్మారెడ్డి వెల్లడి..



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** దేశంలో అతిపెద్ద పార్లమెంట్ అయిన మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో, ఈసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని, మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాడు బోయిన్ పల్లిలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో పార్లమెంటు ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ... మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ కేటాయించినందుకు కేసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అందరం సమిష్టిగా ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని, కెసిఆర్ హాయంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని విఫలమయ్యారని ప్రజలు ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, వివేకానంద్, బండారి లక్ష్మారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నవీన్ రావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డుకు శ్రీవాణి ఎంపిక




**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామానికి చెందిన శ్రీవాణి అనే కాంట్రాక్టు మహిళా ఉద్యోగికి ఎంపవర్డ్ ఉమెన్ అవార్డు లభించింది. 2008 నుంచి బాలికలు, మహిళలు, వృద్ధుల సమస్యలపై మహిళా సంఘాల సభ్యురాలిగా విధులు నిర్వహిస్తూ 2015 నుంచి పోలీస్ శాఖ తరపున ఫ్యామిలీ కౌన్సిలింగ్ మెంబర్ గా ఉత్తమ సేవలు అందించడంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు ఫౌండేషన్ వారు పైన పేర్కొన్న అవార్డుకు ఎంపిక చేశారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవాణికి అవార్డు దక్కడంతో ఆర్డీఎస్, సఖి సంస్థల నిర్వాహకులతో పాటు తోటి సిబ్బంది వెల్టూర్ గ్రామస్తులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# పురస్కారాలు ప్రతిభకు వన్నెతెస్తాయి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) :** పురస్కారాలు ప్రతిభావంతుల ప్రతిభకు వన్నెతెస్తాయని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న వనపర్తికి చెందిన డా.గోకుల అనంతప్ప,డా.గాలిముడి రాములును ఆదివారం సాహితీ కళా వేదిక సభ్యులు ఘనంగా సత్కరించారు.గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు వీరికి ఈ నెల 5వ తేదీన రవీంద్ర భారతిలో గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుడిగా, గణితావధానిగా డా.అనంతప్ప వివిధ ప్రాంతాలలో తమ ప్రతిభను కనబరచి ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారని, సైకాలజిస్ట్ గా,వ్యక్తిత్వ వికాస నిపుణులుగా డా.రాములు విద్యా రంగానికి చేస్తున్న సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.కళా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఓంకార్ మాట్లాడుతూ ప్రతిఫలాపేక్ష లేకుండా నిరంతరం విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించేలా చేస్తున్న వీరి సేవలు అమూల్యమైనవని ,అవార్డులు ప్రతి ఒక్కరిలో మరింత ఉత్సాహాన్నిస్తాయని తెలిపారు.నిర్వాహకులు వీరిని శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,ఎం. ఎ.సత్తార్, కె.గణేశ్ కుమార్ ,శ్రీనివాసులు,ఆర్ డి ఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,ఖమర్ రహ్మాన్, బండారు శ్రీనివాస్,శ్యాం సుందర్ అడ్వకేట్,టి. రాం రెడ్డి,బాలకృష్ణ,గోపి,కుమార్,రాజు ,చెన్నయ్య,ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ టి యు రాష్ట్ర బృందం



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:** బిజెపి కుట్రలను వ్యతిరేకించి, బిజెపి ఒత్తిడికి తలోగ్గని ఆర్ఎస్ పి బీఎస్పీ కి రాజినామ చేసి, బిఆర్ఎస్ తో కలిసి పనిచెయ్యడానికి ముందుకు వస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని బి ఆర్ టి యు రాష్ట్ర అద్యక్షులు రాంబాబు యాదవ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రూసింగ్ కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ బి ఆర్ టి యు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వేముల మారయ్య తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా బహుజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో పని చెయ్యటానికి ముందు రావటం చాలా సంతోషమన్నారు.అట్టడుగు వర్గాల ప్రజల ప్రయో జనాలు కాపాడడంలో బిఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు .రాజ్యంగ హక్కుల ఉల్లంగా ణలో కాంగ్రెస్,బీజేపీ పోటీ పడుతున్నాయన్నారు.కార్మిక వర్గం అత్యధికులు ధళిత బహుజనులే ఉన్నారన్నారు .ఈ కాంగ్రెస్, బీజేపీ,పాలనలో వారి హక్కులు హరించబ దుతున్నాయి.అందుకే వారి సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు తెలిపారు .

# పార్లమెంట్ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 60 నుంచి 70 వేల మెజారిటీ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 17 :** మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయం కి విచ్చేసిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 60 నుంచి 70 వేల మెజారిటీ తెప్పిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు చాలామంది ఉన్నారు, ఇప్పుడు ఏ ఇతర పార్టీల నుంచి నాయకులను జాయిన్ చేసుకోవాల్సిన అవసరం మాకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ ,మల్లాపూర్:** మల్లాపూర్ డివిజన్ పరిధిలో కె.ఎల్ రెడ్డి నగర్ లో నూతన కెమెరాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుకాణాలు కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద మరియు కాలనీలలో కూడా సీసీ కెమెరాలు భద్రత కోసం అమర్చుకోవడం మంచిది పద్ధతేనని ఇటీవల కాలంలో చాలామంది సీసీ కెమెరాలు పై ఆధార పడుతున్నారు ఇండ్లలో గాని కాలనీలో కానీ జరిగిన దొంగతనాలను కూడా గుర్తించి దొంగలను పట్టించడంలో సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే గారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, మరియు యాకోబు రెడ్డి,లక్ష్మి, జయశ్రీ బిఆర్ఎస్ నాయకులు వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నేటితో ముగియనున్న రాయలగండి శ్రీశ్రీశ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఉత్సవాలు







**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మార్చి 17:** అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం జ్యోతినాయక్ తండ గ్రామపంచాయతీలో రాయల గండి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలు గత మూడు రోజుల నుండి కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. రాయల గండి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నేటికీ దళిత పూజారే కొనసాగుతున్నాడు. ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడి నరహరి నేతృత్వంలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఉత్సవాల సందర్భంగా స్వామివారి కొండ క్రింద రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 40 టీం లకు పైగా పాల్గొనడం జరిగింది. ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి నాటక ప్రదర్శన తోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. వీటిని తిలకించేందుకు ఉమ్మడి అమ్రాబాద్ మండలం నుండే కాకుండా అచ్చంపేట నియోజకవర్గం నుండి భక్తులు, ప్రజలు తండోపతండాలకు తరలివచ్చారు. మహిమగల క్షేత్రం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి నీ దర్శించుకునేందుకు వందలాదిగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఫైనల్ కు చేరుకోవడం జరిగింది. సాయంత్రం వంకేశ్వరం, చిట్లంకుంట గ్రామాలకు చెందిన వాళ్లు వాలీబాల్ క్రీడాకారులు ఫైనల్లో పోటీపడ్డారు. ఇరుజట్లుకు చెందిన టీంలు ఉత్కంఠ భరితంగా ఫైనల్ మ్యాచ్ కొనసాగడం పట్ల అభిమానులు కేరింతలతో వాలీబాల్ క్రీడా మైదానంలోకి రావడం పట్ల కొంత ఘర్షణ చోటుచేసుకుంది. ససేమిరా వినకపోవడం పట్ల వాలంటీర్ పై ఆయా గ్రామాల వారు దురుసుగా ప్రవర్తించడంతోపాటు మీదికి వచ్చి ఘర్షణ చేయడం జరగడం జరిగింది. స్థానిక పోలీసులు ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ఇరువు వర్గాల వారిని అదుపు చేసే క్రమంలో స్వల్ప లాటి చార్జి పోలీసులు చేయడం జరిగింది. ఈ ఉత్కంఠ వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ టోర్నమెంట్ పోటీల్లో వంకేశ్వరం గ్రామానికి చెందిన వారు కైవసం చేసుకోవడం జరిగింది. మూడు రోజులపాటు కొనసాగిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది.



ద్వితీయ బహుమతి చిట్లంకుంట గ్రామానికి రూ.50 వేలు, తృతీయ బహుమతి రూ. 30 వేలు జంగిరెడ్డిపల్లి గ్రామాల వారు అందుకున్నారు. ఈ వాలీబాల్ పోటీలు క్రీడలను తిలకిచ్చేందుకు క్రీడాకారులు, ఆయా గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడి నరహరి, పిఈటిలు రాజు నాయక్, లింగ్యా నాయక్, వెంకటేష్, భీమయ్య లతో మరి కొంతమంది పాల్గొన్నారు.

- రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల పోటీలను తిలకించిన ఎమ్మెల్యే
- వాలీబాల్ క్రీడల విజేతగా నిలిచిన వంకేశ్వరం గ్రామం
- ఆదివారం జాతరకు తరలివచ్చిన భక్తులు, ప్రజలు
- వాలీబాల్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం
- క్రీడలను తిలకించిన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి
- ఫైనల్ మ్యాచ్లో ఇరు గ్రామాల చెందిన వారు ఘర్షణ...
- అల్లర్లు తలేత్తకుండా పోలీసులు లాఠీచార్జి....





## ఫైనల్ మ్యాచ్లో పాల్గొన్న జట్లకు ఎమ్మెల్యే బహుమతులు అందజేత

రాయల గండి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విజేతలకు అందజేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి చేతుల మీదుగా వంకేశ్వరం గ్రామానికి చెందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 1 లక్ష నగదు ఇవ్వడం జరిగింది.





## జాతీయ రహదారిపై పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు :ఎస్సై శివకుమార్

**పెద్దమందడి (నేటి ఫోకస్ న్యూస్)** ఎమ్మెల్సీ, లోక్ సభ ఎన్నికల దృష్ట్యా 44వ జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి దగ్గర పోలీసు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎన్నికల నియమావళినీ అనుసరించి వాహనాలలో డబ్బులు అధికంగా తరలిస్తే పట్టుకొని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర పోలీసు బలగాలతో కలిసి చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి వాహనాలు తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.





## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

### బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** వనపర్తి పట్టణానికి చెందిన ఖలీల్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. పెద్ద గూడెం గ్రామం లో ట్రాన్స్ఫార్మర్ దగ్గర వ్యవసాయ కనెక్షన్ కు సంబంధించి మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోను అని మిల్లర్స్కి యం.యల్.ఏ హెచ్చరిక



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 17 :** మిర్యాల గూడ నియోజకవర్గంలో కొద్ది రోజులు గా రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్స్ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని. సరైన ధర లేక రైతులు నష్టపోతుండడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా బైక్ పై రైస్ మిల్స్ అన్ని సందర్శించి అక్కడి రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని రైస్ మిల్లర్లని కలిసి ధాన్యం కొనుగోలు ఆలస్యం చేస్తూ రైతులను రోజులు తరబడి రోడ్లపై వెయిటింగ్ చేయించి వారిని ఇబ్బంది పెట్టడం సరికాదు. వారికి సరైన ధర నిర్ణయించి వారికి న్యాయం చేయాలని యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగింది.